క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మంథని: మంథనిలోని 132/33కేవీ సబ్ స్టేషన్ అత్యవసర మరమ్మతు దృష్ట్యా మంథని, గుంజపడుగు, నాగారం, గోపాల్‌పూర్, వెంకటాపూర్, బిట్టుపల్లి, ఎక్లాస్‌పూర్, ముత్తారం మండలం ఖమ్మంపల్లి, సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయముంటుందని విద్యుత్ శాఖ ఏఈ కనకయ్య తెలిపారు. ఉదయం ఆరు గంటల నుంచి పది గంటల వరకు కరెంట్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఫోన్ అప్పగింత

జూలపల్లి: బాలరాజుపల్లె గ్రామానికి చెందిన నలిగేటి రమేశ్ ఇటీవల జూలపల్లికి ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో తన సెల్‌ఫోన్ పోయింది. స్థానిక ఠాణాలో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసి ఫోన్‌ను గుర్తించి గురువారం బాధితుడికి అప్పగించారు. ఏఎస్సై రామచంద్రయ్య, పీసీ శ్రీకాంత్ ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ఎలిగేడు: మెడకల్ ఆఫీసర్ నిస్సీక్రిస్టీనా ఆధ్వర్యంలో శివపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఇటుక బట్టీల్లో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి రక్తహీనత ఉన్న మహిళలకు ఐరన్, కాల్షియం మాత్రలను అందజేశారు. సీహెచ్‌వో విజేందర్ రాజు, హెల్త్ సూపర్‌వైజర్లు లక్ష్మీనారాయణ, నాగమణి, ఏఎన్ఎం అమృత, ఆశ కార్యకర్త రాధిక తదితరులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్‌లో చేరిక

పెద్దపల్లి రూరల్: రాగినేడు గ్రామానికి చెందిన కార్మిక నాయకుడు పెర్క రాజమల్లు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలో చేరారు. ఉమ్మడి జిల్లా కార్యదర్శి బొంకూరి సురేందర్ సన్ని ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్‌రెడ్డి రాజమల్లుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సీనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

గోదావరిఖనిటౌన్: ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాల్ బాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3న ఉదయం 9 గంటలకు స్థానిక పవర్‌హౌస్‌కాలనీలోని డాక్టర్ అంబేడ్కర్ యూత్ బాల్ బ్యాడ్మింటన్ గ్రౌండ్‌లో పురుషులు, మహిళల సీనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బంగారు స్వామి, ప్రధాన కార్యదర్శి డి.దుర్గయ్య ప్రకటనలో తెలిపారు.

గుండె సంబంధ వ్యాధులపై అవగాహన

గోదావరిఖని: గుండె సంబంధ వ్యాధులపై ఆర్జీ–1 ఏరియా జీడీకే–5 ఓసీపీ ఉద్యోగులకు శుక్రవారం అవగాహన కల్పించారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారం పద్మ పలు సూచనలు చేశారు. మేనేజర్ రమేశ్‌బాబు, అడిషనల్ మేనేజర్ రాములు, పోనగోటి శ్రీనివాస్, ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పార్థివ వాహనాలను కేటాయించండి

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్) నుంచి మృతదేహాలను వారి స్వస్థలాలకు తరలించడానికి రెండు ఉచిత పార్థివ వాహనాలను కేటాయించాలని డీహెచ్‌పీఎస్ నాయకులు మద్దెల దినేశ్, ఎర్రల రాజయ్య డిమాండ్ చేశారు.

ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు

సుల్తానాబాద్‌రూరల్: గర్రెపల్లిలోని రైతు వేదికలో శుక్రవారం హార్ట్‌ఫుల్‌నెస్ శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రశిక్షకుడు సుధాకర్ మాట్లాడుతూ.. ధ్యానంతో ఒత్తిడి నుంచి పూర్తిగా బయటపడే అవకాశముంటుందన్నారు.

నిధులు మంజూరు చేయాలి

కాల్వశ్రీరాంపూర్: నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా గతంలో కేంద్ర ప్రభుత్వం 2017లో జగిత్యాల–ఘన్‌పూర్ నేషనల్ హైవే నిర్మాణానికి రూ.63కోట్ల నిధులు మంజూరు ఇచ్చినా పాలకుల నిర్లక్ష్యంతో వెనక్కి వెళ్లాయని, తిరిగి నిధుల మంజూరుకు కృషి చేయాలని కిష్టంపేట మాజీ సర్పంచ్ కాసర్ల తిరుపతిరెడ్డి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కు శుక్రవారం కరీంనగర్‌లో వినతి పత్రం ఇచ్చారు.

నాలా పరిశీలన

కోల్‌సిటీ: గోదావరిఖని శివాజీనగర్‌లోని కూరగాయల మార్కెట్ సమీపంలో ఇటీవల ప్రధాన నాలా గోడ, రోడ్లు కూలిపోవడంతో జేసీబీ వాహనం నాలాలో పడిపోయింది. ప్రమాదకరంగా మారిన ఈ నాలాను శుక్రవారం బల్దియా ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, డీఈ హనుమాన్ నాయక్‌తోపాటు కార్పొరేటర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, నాయకులు సింహాచలం, డేవిడ్ పరిశీలించారు. ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆదేశాలతో నాలాను పరిశీలించినట్లు తెలిపారు.

పన్నూర్ సమస్యలు పరిష్కరించాలి

రామగిరి: పన్నూర్ గ్రామంలోని పలు సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎంపీటీసీ చిందం మహేశ్ శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లారు.


గోదావరిఖనిటౌన్: అమ్మ పరివార్ పిల్లల ఆశ్రమంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్


మంథని మహాలక్ష్మీ దేవాలయంలో ధనలక్ష్మి పూజ

ఆనందోత్సాహాలతో దీపావళి వేడుకలు

దీపావళి పండుగను పురస్కరించుకొని జిల్లాలో గురు, శుక్రవారాల్లో సంబరాలు అంబరాన్నంటాయి. భక్తులు నూతన వస్త్రాలు ధరించి శ్రీకేదారేశ్వర వ్రతం జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. వ్యాపారులు తమ దుకాణాల్లో ధనలక్ష్మి పూజలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్


యైటింక్లయిన్‌కాలనీ: టపాసులు కాలుస్తున్న స్థానికులు


సుల్తానాబాద్‌లో పూజలు చేసిన కుటుంబ సభ్యులు


జూలపల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


కాల్వశ్రీరాంపూర్‌లో దీపాలు వెలిగిస్తున్న మహిళలు


ఓదెల: కొలనూర్‌లో కేదారేశ్వర పూజలు


ధర్మారం: చిన్నారులతో వేడుకలు జరుపుకుంటున్న తల్లి


జ్యోతినగర్: నర్రశాలపల్లిలో బాణసంచా కాలుస్తున్న స్థానికులు


ఎలిగేడులో బాణసంచా కాలుస్తున్న స్థానికులు

ఇంటింటి సర్వే మెటీరియల్ పంపిణీ

ఎలిగేడు: సమగ్ర కుటుంబ సర్వే, కుల గణనలో భాగంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బందికి సర్వే మెటీరియల్ అందజేశారు. ఈ సర్వేలో ముందస్తుగా ఇంటింటికి స్టిక్కర్లను అంటించే కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఈనెల 5 వరకు గృహాలకు స్టిక్కర్లను అంటించడం పూర్తవుతుందని ఎంపీడీవో భాస్కర్‌రావు తెలిపారు. మండలంలో నలుగురు సూపర్‌వైజర్లు, 49 మంది ఎన్యూమరేటర్లు పాల్గొంటారన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో సామాజిక, కుల, ఆర్థిక, రాజకీయ, ఉపాధి సమగ్ర సర్వేను ఎన్యూమరేటర్లు ప్రారంభించారు. శుక్రవారం మండలవ్యాప్తంగా 750 ఇళ్లలో వివరాలతో కరపత్రాలను అంటించి సర్వే నిర్వహించారు. అబ్బాపూర్‌లో ఎంపీడీవో పద్మజ సమగ్ర సర్వేను పరిశీలించారు. కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, మహిళా సంఘాల సీఏలు పాల్గొన్నారు.


ధూళికట్టలో ఇంటికి కరపత్రం అంటిస్తున్న సిబ్బంది

కమాన్‌పూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం నుంచి ఇంటింటికి సర్వే స్టిక్కర్లు అంటించే కార్యక్రమాన్ని ఎంపీడీవో లలిత జూలపల్లిలో ప్రారంభించారు. ఎంపీవో భాస్కర్, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

ఓదెల: మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే మెటీరియల్‌ను ఎంపీడీవో తిరుపతి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. మండలంలో 10 మంది సూపర్‌వైజర్లు, 97 మంది ఎన్యూమరేటర్లను నియమించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.


పెద్దపల్లిరూరల్: నివాళి అర్పిస్తున్న నాయకులు


కమాన్‌పూర్‌లో నివాళి అర్పిస్తున్న నాయకులు

ఇందిరాగాంధీకి నివాళి

పెద్దపల్లిరూరల్: మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు స్ఫూర్తిదాయకమని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూషణవేణి సురేశ్‌గౌడ్ అన్నారు. ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్, తూముల సుభాష్‌రావు, పైడ పద్మ రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీశ్, నాంసాని శ్రీనివాస్, బండారి సునీల్‌గౌడ్, కోల అనిల్, గంగుల సంతోష్, తాళ్ల కళ్యాణ్, సంతోష్, నదీమ్, రవూఫ్, ఫసి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పీహెచ్‌సీలో పండ్లు పంపిణీ చేశారు.

ఓదెల: మడక, కొలనూర్, ఓదెల గ్రామాల్లో ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మాజీ ఎంపీటీసీ ఆవుల ముక్తేశ్వర్, కాంగ్రెస్ నాయకులు గొస్కె రాజేశం, మాధవరెడ్డి, లక్ష్మణ్, శ్రీనివాస్, సదారెడ్డి, అజయ్ పాల్గొన్నారు.

వల్లభాయ్ పటేల్‌కు నివాళి

యైటింక్లయిన్‌కాలనీ: ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని గురువారం గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీఐ ఎస్.ప్రసాద్‌రావు పూలమాల వేసి నివాళి అర్పించారు. సిబ్బందితో భారతీయ ఏక్ దివస్ ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సైలు వెంకటకృష్ణ, ఫరీద్, అహ్మదుల్లా, ఏఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుళ్లు భార్గవ్, ప్రవీణ్, రవికుమార్, వెంకటేశ్, అనూష తదితరులు పాల్గొన్నారు.


ప్రతిజ్ఞ చేస్తున్న టూటౌన్ సీఐ ప్రసాద్‌రావు, సిబ్బంది

జిల్లా గ్రంథాలయ చైర్మన్‌కు సన్మానం

కమాన్‌పూర్: జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన అంతటి అన్నయ్యగౌడ్‌ను మండల గౌడ సంఘం నాయకులు సుల్తానాబాద్‌లో ఆయన నివాసంలో గురువారం కలిసి సన్మానించారు. కోలా నర్సగౌడ్, వెంగలి రాజయ్య, నగునూరి నర్సయ్య, గుర్రం శ్రీనివాస్, పొన్నం వెంకన్న, రంగు శ్రీనివాస్, తిరుపతి, గట్టు సతీశ్, మల్యాల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.


అన్నయ్యగౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

ప్రభుత్వ ఉపాధ్యాయుడికి సన్మానం

కాల్వశ్రీరాంపూర్: ఇటీవల డీఎస్సీ ఫలితాల్లో పెగడపల్లి గ్రామానికి చెందిన ఆసంపల్లి మహేందర్ మెరిట్ సాధించి ఎల్‌పీటీ తెలుగు పండిట్‌గా అంతర్గాం మండల కేంద్రంలో ప్రభుత్వం ఉపాధ్యాయుడిగా నియామకయ్యారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్ కాల్వశ్రీరాంపూర్‌లో శుక్రవారం మహేందర్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

నియామకం

మాదిగ మిత్రమండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పాపయ్య



సుల్తానాబాద్: నీరుకుల్ల గ్రామానికి చెందిన కోటగిరి పాపయ్యను మాదిగ మిత్ర మండలి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకం చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఆసంపల్లి నారాయణ ప్రకటించారు. శుక్రవారం ఉత్తర్వుల కాపీని ఆయనకు సుల్తానాబాద్ మండల కేంద్రంలో అందజేశారు.

తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజేశం



ఫెర్టిలైజర్‌సిటీ: పాలకుర్తి మండలం ఎఫ్‌సీఐ ఎల్కలపల్లి గేట్ గ్రామానికి చెందిన ఆడెపు రాజేశంను తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరామోహన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా పోచయ్య



ఎలిగేడు: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కార్యదర్శిగా ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన న్యాతరి పోచయ్యను నియమిస్తూ వ్యవస్థాపక అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు.

కార్యవర్గం ఎన్నిక

మంథని: మున్సిపల్ పరిధిలోని ఖబ్రిస్థాన్, ఈద్గా కమిటీలకు నూతన కార్యవర్గం ఎన్నికైంది. కమిటీ చైర్మన్‌గా ఎండీ ఖాజామొయినొద్దీన్, వైస్ చైర్మన్‌గా ఏజాజ్ మొహమ్మద్, ప్రధాన కార్యదర్శిగా ఎండీ అక్బర్ అలీ, కార్యదర్శిగా సయ్యద్ పర్వేజ్, గౌస్, ట్రెజరర్‌గా ఇష్తియార్ అలీ, లీగల్ అడ్వైజర్‌గా న్యాయవాది మహబూబ్ అలీ బేగ్, సయ్యద్ సిరాజోద్దీన్‌ను ఎన్నుకున్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

పెద్దపల్లి రూరల్: ఎన్టీపీసీలో ఈనెల 23, 24ల్లో జరిగే సీపీఎం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి యాకయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరించి అనంతరం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈసందర్భంగా సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు, కునారం బ్రిడ్జి పనులు వేగవంతం చేసేలా, డబుల్ బెడ్రూం ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు ఇచ్చేలా పోరాటాలు చేయాలన్నారు. పెద్దపల్లిలో అంబేడ్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు, జిల్లా నాయకులు సెపెల్లి రవీందర్, జిల్లాల ప్రశాంత్, మోదింపల్లి శ్రావణ్, ఎస్.దిలీప్, వెంకటస్వామి, కాజా, నవీన్, ఆరేపల్లి చంద్రయ్య కుక్క అన్వేశ్, సురేశ్, శ్రీశైలం, కృష్ణ సందీప్, సదయ్య, లింగయ్య పాల్గొన్నారు.

రామగుండంలో భారీ వర్షం

రామగుండం: రామగుండం, అంతర్గాం మండలాల పరిధిలో శుక్రవారం ఉదయం భారీ వర్షం కురిసింది. పట్టణంలోని జెన్‌కో క్వార్టర్లు ఇప్పటికే శిథిలావస్థకు చేరడంతో ప్రస్తుతం కురిసిన వర్షానికి గోడలు, క్వార్టర్ల ప్రాంగణం పూర్తిగా బురదమయమైంది. ఓ దశలో మబ్బులు కమ్మేయడంతో రామగుండం రైల్వే ట్రాక్, సిగ్నల్స్ సైతం కనిపించలేదు. అంతర్గాం మండల పరిధిలోని గ్రామాల్లో రైతులు వరి కోతలకు సమాయత్తమవుతున్న క్రమంలో కురిసిన వర్షానికి పైరు నేలకొరిగింది.


రోడ్డుపై వరద ప్రవాహం



ఎలిగేడు: ధూళికట్ట వెలమ సంఘం కమ్యూనిటీ హాల్ దగ్గరున్న గ్రామ పోచమ్మ ఆలయం చుట్టూ పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో ప్రమాదకరంగా మారింది. ఆలయానికి వచ్చే భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసే క్రమంలో పాములు, తేళ్లు, విష పురుగులు సంచరిస్తున్నాయని భయపడుతున్నారు. అధికారులు స్పందించి తొలగించాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
పున్నమయ్య, పంచాయతీ కార్యదర్శి, సెల్ నం.: 9652513146

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలు

గోదావరిఖని: సింగరేణి గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలను గురువారం స్థానిక భాస్కర్‌రావుభవన్‌లో ఘనంగా నిర్వహించారు. జెండా ఎగరేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. నాయకులు కవ్వంపల్లి స్వామి, మడ్డి ఎల్లాగౌడ్, ఆరెల్లి పోశం, మాదన మహేశ్, సంకె అశోక్, రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట్ రెడ్డి, బోగ సతీశ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


జెండా ఎగరేస్తున్న నాయకులు

వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు

సుల్తానాబాద్: పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. పేదలకు ప్రధాన మార్కెట్లో వివిధ రకాల పండ్లను పంపిణీ చేశారు. వేణుగోపాలస్వామి, పెరికిద్దే ఆంజనేయస్వామి ఆలయాల అర్చకులు సౌమ్యశ్రీ శ్రావణ్‌కుమార్, కొండపలకల అభిలాష్, వికాస తరంగిణి శాఖ చీఫ్ కోఆర్డినేటర్ సాదుల సుగుణాకర్, గొట్టం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.


సుల్తానాబాద్‌లో పేదలకు పండ్లు పంపిణీ చేస్తున్న పూజారి శ్రవణ్‌కుమార్

నాణ్యమైన విద్య అందించాలి

యైటింక్లయిన్‌కాలనీ: సీబీఎస్ఈ విద్యకు సంబంధించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని సింగరేణి పాఠశాలల ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ అన్నారు. ఆర్జీ–2ఏరియా సెక్టార్–3 సింగరేణి పాఠశాలను శుక్రవారం సందర్శించారు. పాఠశాల హెచ్ఎం సుందర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గోదావరిఖని: విద్యార్థులను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంటుందని గుండా శ్రీనివాస్ సూచించారు. గోదావరిఖనిలోని సెక్టార్‌వన్ పాఠశాలను సందర్శించి సౌకర్యాలను తనిఖీ చేశారు. పాఠశాల కరస్పాండెంట్ కిరణ్‌బాబు, హెచ్ఎం శ్రీనివాసు, ఉపాధ్యాయులు స్వర్ణలత, కుమారస్వామి, శశికళ, పూర్ణచందర్, శ్రీనివాసు, శ్రీలత, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులతో మాట్లాడుతున్న శ్రీనివాస్

తబితా ఆశ్రమానికి కుర్చీలు పంపిణీ

రామగుండం: పట్టణంలోని తబితా ఆశ్రమానికి దీపావళి పండుగ పురస్కరించుకొని శుక్రవారం సండే మార్కెట్ ఏరియాకు చెందిన ఓదెల రాజమౌళి సేవాసమితి ఆధ్వర్యంలో 20 కుర్చీలు, అనాథ చిన్నారులకు మిఠాయిలు అందజేశారు. ఈదునూరి హరిప్రసాద్, అప్పాసి శ్రీనివాస్, తాజ్, గౌస్, యూసుఫ్, గుర్రం అంజయ్య, సయ్యద్ అన్వర్, మహ్మద్ సలాఉద్దీన్ తదితరులున్నారు.


కుర్చీలు అందజేసిన రాజమౌళి

42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలి

సుల్తానాబాద్: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తంగళ్లపల్లి రాజ్‌కుమార్ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను కలిసి విన్నవించారు. శుక్రవారం కరీంనగర్‌కు వచ్చిన సందర్భంగా ఆయనకు వినతిపత్రం అందజేశారు.

ఓదెల: రాబోయే స్థానిక ఎన్నికల్లో విశ్వబ్రాహ్మణులకు రిజర్వేషన్లను ప్రకటించాలని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కట్ట రాజానందం, కోశాధికారి నాగవెల్లి శ్రీమన్నారాయణ బీసీ తరగతుల కమిషన్‌కు వినతిపత్రమిచ్చారు.

పెద్దపల్లి: సగర కులాన్ని బీసీ–డీ నుంచి తిరిగి బీసీ–ఏలోకి మార్చాలని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌కు జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు మరుకు లక్ష్మణ్ వినతిపత్రం అందించారు.

హామీ నెరవేర్చాలి

పెద్దపల్లి రూరల్: కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని వెంటనే నెరవేర్చాలని రాష్ట్ర బీసీ కమిషన్‌కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడూరి శ్రీమన్నారాయణతో కలిసి సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు.

విజయవంతం చేయాలి

సుల్తానాబాద్: కుటుంబ సామాజిక, కుల సర్వేలు విజయవంతం చేయాలని సీపీవో రవీందర్ కోరారు. సుల్తానాబాద్‌లో స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. మున్సిపల్‌తోపాటు మండలంలో వేగవంతంగా స్టిక్కరింగ్ చేయాలన్నారు.

టెండర్లకు ఆహ్వానం

పెద్దపల్లిరూరల్: దేవునిపల్లి శ్రీలక్ష్మీనృసింహస్వామి జాతర సందర్భంగా టెంకాయలు, లడ్డూ, పులిహోర ప్రసాదం తదితర అమ్మకాలకు సంబంధించి దుకాణాల ఏర్పాటుకు సీల్డు టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఈవో శంకరయ్య తెలిపారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహించే టెండర్లలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.

రేపు మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం

పెద్దపల్లిరూరల్: బంధంపల్లి స్వరూప గార్డెన్‌లో ఈనెల 3న ఉదయం 11 గంటలకు మున్నూరుకాపు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్, కాపు యువత రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజీవ్ తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ, సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో మున్నూరుకాపులు పార్టీలకు అతీతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరవుతారని పేర్కొన్నారు.

కాస్మోటిక్ చార్జీల పెంపుపై సంబరాలు

సుల్తానాబాద్‌రూరల్: ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచడంపై భూపతిపూర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే విద్యాలయంలో శుక్రవారం అధ్యాపక బృందం, విద్యార్థులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.

వరి కోతలు ఆపాలి

ఓదెల: రైతులు వరి కోతలను ఆపివేయాలని వ్యవసాయాధికారి భాస్కర్ సూచించారు. శుక్రవారం కొలనూర్ గ్రామంలో రైతులతో మాట్లాడారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో వర్షాలున్నందున వరి కోతలను ఆపాలన్నారు.